# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 323 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.21.03.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## సంయమనం, సాహసం మరియు సైన్స్ యొక్క విజయం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 20**

తొమ్మిది నెలల తర్వాత భూమికి సురక్షితంగా తిరిగి వచ్చినందుకు, భారత సంతతికి చెందిన వ్యామోగామి సునీత విలియమ్స్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు డాక్టర్ ధనసరి సీతక్క పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి

## హైదరాబాదులో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు తెలంగాణ సర్కార్‌తో కీలక ఒప్పందం

**హైదరాబాద్ నివాస్ న్యూస్. మార్చ్ 20**

సంస్థ ఛైర్మన్ మరియు సీఈఓతో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేసిన సీఎం మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసుకై పోటీ పడిన పలు రాష్ట్రాలు అమెరికాకు చెందిన మల్టీనేషనల్ సంస్థ మెక్ డొనాల్డ్స్‌కు ప్రస్తుతం తెలంగాణలో 38 అవుట్‌లెట్‌లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం మరో మూడు లేదా నాలుగు కొత్త అవుట్‌లెట్‌లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో బుధవారం సంస్థ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. 2 వేల మంది ఉద్యోగులతో ఈ సంస్థ కార్యాలయం హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సదరు సంస్థ ఛైర్మన్, సీఈఓ క్రిస్ కెంప్‌జెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ కార్యాలయ ఏర్పాటుకు సంబంధించి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి ముందుకు




రావడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని సీఎం అన్నారు. ప్రభుత్వం తరపున సంస్థకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు గుడ్ న్యూస్ రైతు భరోసాకు 18 వేల కోట్ల నిధులు కేటాయింపు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

హైదరాబాద్‌అసెంబ్లీలో మూడోసారి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రేవంత్ సర్కార్ రైతులకు శుభవార్త చెప్పింది. బడ్జెట్?లో రైతు భరోసాకు రూ. 18 వేల కోట్లను కేటాయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులకు ఏడాదికి ఎకరానికి 12 వేల రూపాయలు అందుతాయని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అవకతవకలకు అడ్డుకట్ట వేసి.. రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్?లో పెద్ద పీట వేసింది. వ్యవసాయ శాఖకు బడ్జెట్?లో 24 వేల 439 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో మూడెకరాల భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేసిన సంగతి తెలిసిందే. రూ. 1,230.98 కోట్లను రైతుల అకౌంట్లలో వేసింది. దీంతో ఇప్పటి వరకు మొత్తం 44.82 లక్షల మంది రైతులకు రూ. 3,487.82 కోట్ల రైతు భరోసా నిధులు అందాయి. జనవరి 26న పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామానికి రూ. 568.99 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసి ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఫిబ్రవరి 5న రాష్ట్రవ్యాప్తంగా ఒక ఎకరం వరకు ఉన్న 17 లక్షల మంది రైతులకు చెందిన 9.29 లక్షల ఎకరాల భూమికి గాను రూ. 557.54 కోట్లు జమ చేశారు. రెండెకరాల వరకు




ఉన్న రైతులకు ఫిబ్రవరి 10న 13.23 లక్షల మందికి, ఫిబ్రవరి 12న రికార్డులు అప్‌డేట్ చేసిన 56 వేల మంది రైతులకు రూ. 38.34 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,130.29 కోట్లు నిధులు జమ చేశారు. అదే రోజు మూడెకరాల వరకు ఉన్న 9.56 లక్షల మంది రైతులకు చెందిన 20.51 లక్షల ఎకరాలకు రూ. 1,230.98 కోట్లు నిధులను డైరెక్ట్ బెనిఫీషియరీ ట్రాన్స్‌ఫర్ ద్వారా రైతు ఖాతాల్లో వేశారు. దీంతో ఇప్పటి వరకు 44.82 లక్షల మంది రైతులకు చెందిన 58.13 లక్షల ఎకరాలకు రైతు భరోసా కింద రూ. 3,487.82 కోట్ల నిధులను ప్రభుత్వం జమ చేసింది. మిగతా వారికి త్వరలో నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. బడ్జెట్?లో రైతు భరోసాకు 18 వేల కోట్లు కేటాయించడంతో రేపోమాపో రైతు భరోసా అర్హులైన లబ్దిదారులకు అందనుంది.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ని కలిసిన ఎం ఎల్ సిఅంజిరెడ్డి







**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

కేంద్ర మంత్రి ,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి , కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు డా. కె.లక్ష్మణ్ తో కలిసి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తో ప్రత్యేకంగా సమావేశం అయినా ఎం ఎల్ సి. అంజిరెడ్డి వారి సతీమణి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి . ఈ కార్యక్రమంలో ఎంపీలు డీకే.అరుణ, అరవింద్ ధర్మపురి గారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి రఘునందన్ రావు , గోడం నగేష్ గారు, మాల్కా కొమురయ్య , మాజీ ఎం ఎల్ సి.రాంచందర్ రావు ,పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ కి అరకు కాఫీ ఉత్పత్తులు అందజేసిన మంత్రి సంధ్యారాణి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**


అరకు కాఫీ దేశంలోనే అత్యుత్తమ ప్రతిష్ఠను సంపాదించుకుందన్న సంధ్యారాణి – రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రైతులను ప్రోత్సహిస్తోందన్న మంత్రి లోకేశ్ – అరకు కాఫీని విస్తృత ప్రాచుర్యంలోకి తేవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న లోకేశ్‌లి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నలుగురు ప్రముఖుల నియామకం


సోమనాథ్


సతీష్‌రెడ్డి


సుచిత్ర ఎల్ల


కేపీసీ గాంధీ

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

వివిధ రంగాల్లో నిష్ణాతులైన నలుగురు ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం గౌరవ సలహాదారులుగా నియమించింది. శ్రీధర ఫణిక్కర్ సోమనాథ్. ఈయన ఇస్రో మాజీ చైర్మన్ (స్పేస్ టెక్నాలజీకి గౌరవ సలహాదారు) సతీశ్ రెడ్డి కేంద్ర రక్షణమంత్రికి సలహాదారుగా చేశారు. (ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ కు సలహాదారు)సుచిత్ర ఎల్ల. ప్రముఖ పారిశ్రామికవేత్త, భారత్ బయోటెక్ సంస్థ ఎండీ (చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారు)కేపీసీ గాంధీ. ప్రముఖ ఫోరెన్సిక్ శాస్త్రవేత్త (ఫోరెన్సిక్ సైన్స్ రంగానికి సలహాదారు) వీరిని కేబినెట్ హోదాతో గౌరవ సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు రెండేళ్లపాటు ఆ పదవుల్లో ఉంటారు.

## మీ తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉంది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 20**

మెగాస్టార్ చిరంజీవిని యూకేలో సత్కరించడంతో పాటు.. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ప్రదానం చేసిన విషయం తెలిసిందే. ఈ అవార్డుపై చిరంజీవి సోదరుడు పవన్ కళ్యాణ్ స్పందించారు. 'మీ తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉంది. జీవిత సాఫల్య పురస్కారం అన్నయ్య ,కీర్తిని మరింత పెంచనుంది. ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకుని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## చెరువుల అభివృద్ధికి అడ్డంకులను తొలగించనున్న హైడ్రా, కార్పొరేట్లు సి ఎస్ ఆర్ నిధులను పెట్టుబడి పెట్టాలని కోరింది.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

చెరువుల అభవృద్ధికి ఆటంకాలు లేకుండా చేస్తాం సీఎస్ ఆర్ నిధులతో సంస్థలు ముందుకు రావాలన్న హైడ్రా ఔటర్ రింగు రోడ్డు పరిధిలో చెరువుల అభివృద్ధికి ఉన్న ఆటంకాలన్నీ తొలగిస్తాం.. సిఎస్ ఆర్ నిధులతో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు కోరారు. చెరువుల సుందరీకరణకే పరిమితం కారాదని.. చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని సంస్థలకు సూచించారు. చెరువుల అభివృద్ధికి సీఎస్ ఆర్ నిధులు వెచ్చిస్తున్న, వెచ్చించడానికి సిద్ధంగా ఉన్న దాదాపు 72 సంస్థల ప్రతినిధులతో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు బుధవారం సమావేశమయ్యారు. జీహెచ్ ఎంసీ లేక్స్ విభాగం అదనపు కమిషనర్ కిల్లు శివకుమార్‌నాయుడు. తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ సీఎస్ ఆర్ వింగ్ డైరెక్టర్ అర్చనా సురేష్‌తో పాటు.. హెచ్‌ఎండీఏ, జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మాధాపూర్‌లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువు, ఉప్పల్‌లోని నల్లచెరువు, అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమృక్నుద్దీన్ దౌలా చెరువులను పూర్తి స్థాయిలో అభివృద్ధి








చేస్తున్నామని.. కమిషనర్ చెప్పారు. ఔటర్ రింగురోడ్డు పరిధిలో 1025 చెరువులుండగా.. ఇందులో 61 శాతం జాడ లేకుండా ఉన్నాయని.. ఉన్న 39 శాతం చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కమిషనర్ చెప్పారు.

## ప్రధాని మోడీని కలిసిన మెదక్ ఎంపీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

దుబ్బాక : ప్రధాని మంత్రి నరేంద్ర మోడీని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గురువారం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రధానిని శాలువాతో సత్కరించారు. నియోజకవర్గ సమస్యలు ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి



చేసినట్లు వెల్లడించారు.

# విద్యావ్యవస్థ పట్ల ప్రభుత్వం చిన్నచూపు.

## సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్..



నివాస్ న్యూస్.ప్రతినిధి

నారాయణపేట జిల్లా. 2024-26 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర విద్యా బడ్జెట్ కేవలం 7.57శాతం(రూ. 23,108 కోట్లు)మాత్రమే కేటాయించిందని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ 15 శాతం కంటే చాలా తక్కువ అని ఇది నిరాశజనకమని పేర్కొన్నారు. 25-26 ఆర్థిక సంవత్సరం రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ. 3,04,965 కోట్లు కాగా విద్యకు కేవలం23,108 వేల కోట్లు (7.57 శాతం) మాత్రమే కేటాయించి సంక్షోభంలో ఉన్న ప్రభుత్వ విద్యను బయటపడేయలేరని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పౌర సమాజం విద్యకు 15 శాతం కేటాయించాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికీ, ముఖ్యమంత్రి కి వేలాది ఉత్తరాలు రాసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదనడానికి బడ్జెట్ లోని అంకెలే సాక్ష్యం అని వివరించారు. ఇప్పటికే ప్రభుత్వ విద్య మీద నమ్మకాన్ని కోల్పోయి 65 శాతం పిల్లల తల్లిదండ్రులు ఆర్థిక భారం మోస్తూ ప్రైవేటు పాఠశాలలో చదివించుకుంటున్నారని తెలిపారు. పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను ఇవ్వాలని ఆలోచన చేస్తున్నట్లు కనిపించడం లేదని, కేటాయించిన బడ్జెట్ అత్యధిక శాతం విద్యాశాఖ సిబ్బంది జీత భత్యాలకే ఖర్చవుతుందని,ఇంటిగ్రేటెడ్ ప్రతిష్టాత్మకం అని చెబుతున్న రెసిడెన్షియల్ పాఠశాలలు కిరాయి బిల్డింగ్ లలో నడుస్తున్న వాటి స్థానంలో ఏర్పాటు చేస్తున్నవే తప్ప అదనంగా విద్యార్థులకు విద్యను అందుకునే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.


# విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన చదువును అందించాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం నల్లగట్టు దగ్గర ఉన్న కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు "వాకిటి శ్రీహరి తనిఖీలో భాగంగా ఎమ్మెల్యే విద్యార్థులతో పాటు ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అన్నారు. అనుక్షణం విద్యార్థులకు అందుబాటులో ఉపాద్యాయులు ఉండాలని సూచించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు రేపటి నుండి జరగబోయే పరీక్షలు ప్రశాంతంగా రాసి మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మక్తల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గణేష్ కుమార్ పాల్గొన్నారు

# బెట్టింగ్ యాప్స్ కేసులో విష్ణుప్రియ విచారణ పూర్తి విచారణలో కీలక విషయాలు వెల్లడించిన విష్ణుప్రియ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 20

15 బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన విష్ణుప్రియ పోలీసుల విచారణలో ఒప్పుకున్న విష్ణుప్రియ భారీగా డబ్బులు వచ్చినట్టు విష్ణుప్రియ వెల్లడి ఒక్కో వీడియోకు రూ. 90 వేలు వచ్చినట్టు స్టేట్‌మెంట్ విష్ణుప్రియ స్టేట్‌మెంట్ రికార్డు చేసిన పోలీసులు విష్ణుప్రియ ఫోన్ సీజ్ చేసిన పంజాగుట్ట పోలీసులు.

# సామాజిక మాధ్యమాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి..

అశ్వారావుపేట : సామాజిక మాధ్యమాల్లో కలిగే అనర్థాలు, ఆర్థిక లావాదేవీలు తో జరిగే మోసాలు పై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ వి. లక్ష్మీపతి విద్యార్థులకు సూచించారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరాయిగూడెం లో గల ఏ 1 కిడ్స్ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్ బెట్టింగ్ యాప్స్,తెలియని వ్యక్తుల ద్వారా ఫోన్ కాల్స్, ఓటిపి,లాటరీ లాంటి వలన జరిగే నేరాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# గుడిగండ్ల గ్రామంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేత.. మఖ్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 35మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి గుడిగండ్ల గ్రామానికి చేరుకున్న వారికి గురువారము రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు%ల% బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలపడం జరిగింది , కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, భరత సింహారెడ్డి, సిపి తిరుపతయ్య, కురువ రమేష్, మేకల రాజు, కూసురు రాజు, ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ గుడిగండ్ల నాయకులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల సర్వారంలో క్రీడా సామాగ్రిని అందజేసిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి... పీవో రాహుల్



నివాస్ న్యూస్ సుజాతనగర్

సుజాత నగర్ సర్వారం ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఐ టి డి ఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతిలో వంద శాతం ఫలితాలకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. 10 వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడన్స్ పై పలు సూచనలు చేశారు. విద్యా ఉద్యోగ అవకాశాలు ఎలా వస్తాయి... వాటి పూర్తి వివరాలు ఫ్లెక్సీ రూపంలో ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేశామని వాటిని ఉపాద్యాయులు అందరూ విద్యార్థులకు అవగాహన కల్పించి లక్ష్య సాధనకు తోడ్పాటు ఇవ్వాలని తెలిపారు. కాసేపు విద్యార్థులతో కలసి ఆటలు ఆడి ఉత్సవ పరిచారు. క్రీడలు శారీర దృఢత్వం మరియు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందించారు. అలాగే సర్వారాం పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి గేమ్స్ కు ఎంపికాబడిన దిలీప్ అనే విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. అనతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ డెవిడ్ రాజ్, ఏటిడిఓ చంద్రమోహన్,స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ గోపాల్రావు మరియు పాఠశాల హెచ్ ఎం శ్రీనివాస్, వార్డెన్ అప్పారావు, ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ జామెంట్రీ కిట్ పంపిణీ




నివాస్ న్యూస్ కొత్తగూడెం

లక్ష్మీదేవి పల్లి మండలంలో గల హేమచంద్రాపురం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు జామెంట్రీ కిట్ విద్యార్థులకు పరీక్షకు కావలసిన అన్ని రకాల సామాగ్రిని ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ చేతుల మీదుగా అందజేశారు. పదవ తరగతి పరీక్షల్లో మంచిగా రాసి రాష్ట్రానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డిఎస్పీ ఆకాంక్షించారు. భావి భారత పౌరులుగా ఔన్నత్యాన్ని కాపాడాలని జీవితంలో తొలిమెట్టు ఎక్కబోతున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీనివాస్,మరియు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది మరియు ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ లడ్డు,గౌతమ్,అర్జున్ కుమార్, చింటూ ఏషావర్,ఉదయ్ సత్యసాయి,శ్యామ్,మొయిన్, కౌశిక్,శశి, ఫ్రెండ్స్ ఫౌండేషన్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు క్రాస్ రోడ్డు లో ఠాను నాయక్ విగ్రహం పెట్టాలి... రమేష్ రాథోడ్,..

## జాటోత్ ఠాను నాయక్ జంక్షన్ గా నామకరణం చేయాలి: గుగులోత్ భద్రు నాయక్.



నివాస్ న్యూస్ పాల్వంచ

స్థానిక పట్టణ పరిధిలోని మైనింగ్ కాలేజ్ ఎదురుగా జాటోత్ ఠాను నాయక్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జాటోతు ఠాను నాయక్ తెలంగాణ గిరిజన ఉద్యమ నాయకుడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిష్టు పార్టీకి నాయకత్వం వహించిన యుద్ధ వీరుడుఅనీ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ ముఖ్ గుండాలను నిజాం రజాకార్లను ఎదురించిన ధైర్యశాలి. ధర్మాపూర్ తండా పోరు గడ్డను దాస్య శృంఖలాలు నుండి విముక్తి చేసి అమరుడైన బంజారా కొదమ సింహంఅనీ అందుకు గిరిజన జనాభా ఎక్కువ ఉన్నా ఈ ప్రాంతం లో (ఇల్లందు క్రాస్ )ఠాను నాయక్ జంక్షన్ మార్చాలని స్థానిక ఏమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో , ధర్మాసోత్ ఉపేందర్, అనిల్ ఇస్లావత్, రామకృష్ణ మాలోత్, చందు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు....... 20 వ.శతాబ్దం భారత దేశచరిత్రలో వీరత్వంలో త్యాగంలోతెలంగాణ రైతాంగ పోరాటానికి మరేదీ సాటి రాదు. ఈ ఉద్యమం. హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంతంలో 1941 నుండి 1951 వరకు దాదాపు పది సంవత్సరాలు వరంగల్ జిల్లాలో జనగామ తాలూకా కేంద్రంగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. జనగామ జమిందార్ విసునూరు రామచంద్రరెడ్డి కొడుకు బాబుదోర ఒక రోజు గుండాలతో తాండకు వచ్చి తాండ గుడిసెలను నిప్పు పెట్టి అగ్నికి ఆహుతి చేసినారు. ఠానునాయక్ అన్న సోమ్లా నాయక్ అతనితో సహా మొత్తం ఐదుగురిని గుండాల సహాయంతో మండుతున్న అగ్నిలో సజీవదహనం చేసి వెళ్ళిపోయారు కొన్ని రోజుల తర్వాత మళ్ళీ బాబుదొర తాండా ప్రజలను హింసించడం మొదలుపెట్టాడు. గుండాలతో రజాకార్లతో మధ్యాహ్నం సమయంలో తాండలో ఠానునాయక్ వదినమ్మ జాటోత్ ఫూలిబాయి అందరికి రహస్య సమాచారం ఇచ్చి తాండ వాసులను పిలపించి అందరినీ ఏకం చేసి ఆడవాళ్ళు కారం పొడితో మగవాళ్ళు వడెసరాళ్ల, వడెసతో దొరల గుండాల పై తిరుగుబాటు ప్రారంభించారు మాట్లాడుతూఅనీ కొనియాడారు. ఈ సందర్భంగా ధర్మాసోత్ ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ జాటోత్ ఠానూ నాయక్ గిరిజన తెగకు చెందిన నిరక్షరాస్యుడు. చాలా తెలివి తేటలు గలవాడు. అతని తెలివి తేటలను గమనించి కమ్యూనిస్టు నాయకులు ఠాను నాయక్ కుటుంబానికి అండగా నిలిచారు. దొరలు,రజాకార్ల పెత్తనాన్ని,ధైర్యంగా ఎదిరించి పోరాడేవాడు అనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ ఇస్లావత్, రామకృష్ణ మాలోత్, చందు,అర్జున్ తదితరులు పాల్గోన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,అమరుడు జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలి

## : మాజీ ఎంపీ సీతారాం నాయక్...





హనుమకొండ జిల్లా మార్చి 20,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో జనగామ కేంద్రంగా ధర్మాపురం మొండ్రాయి దేవరుప్పుల మాదాపురం పాలకుర్తి రామవరం ప్రజల్ని ఏకం చేసి సాయుధ పోరాటం నడిపిన గిరిజన లంబాడి ముద్దుబిడ్డ జాటోత్ తాను నాయక్ 1950, మార్చి 20 న దేశ్ముఖ్ గుండాలతో జరిగిన పోరాటంలో వీరోచితంగా పోరాడు అమరుడయ్యాడని మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ స్పష్టం చేశారు. నేడు టాను నాయక్ 76వ వర్థంతిని పురస్కరించుకొని హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద ఉన్న టాను నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని ప్రభుత్వాలు ఎన్ని మారిన టాను నాయక్ పోరాటాన్ని వారి చరిత్రను విస్మరిస్తున్నారని, ఇతర కులాల వారు తుపాకీ గొట్టానికిని ఎదురొచ్చి ప్రాణాలు కోల్పోయిన వారు మాత్రం ఈనాడు తెలంగాణ స్వతంత్ర పోరాటయోధులుగా కీర్తింపబడుతున్నారని తమ ప్రాణాలను పణంగా పెట్టి సాయుధ పోరాటం నడిపి అనేక గ్రామాలను కాపాడిన గిరిజన ముద్దుబిడ్డ కు దక్కాల్సిన గౌరవం మాత్రము దక్కడం లేదు దీనికి ప్రధాన కారణం నాటి సాయుధ పోరాటంలో నాయకులుగా ఉన్న అగ్రవర్ణాల వారు ఉండటంతో గిరిజన బిడ్డకు చరిత్రలో స్థానం ఇవ్వలేదు మరియు 75సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు సైతంగిరిజనులపట్ల తీవ్ర వివక్షతను కొనసాగిస్తూనే ఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించా లన్నారు మరియు అధికార పార్టీతో సహా ప్రతిపక్షాలు కమ్యూనిస్టు పార్టీలు ప్రజాసంఘాలు, తాను నాయక్ పోరాట చరిత్రను స్మరించుకొని వారికి నివాళులర్పించాలని లేకపోతే 50 లక్షల లంబాడి గిరిజనుల దృష్టిలో దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి ఈరమ్మ గోపి సింగ్ నాయక్, పోరిక అర్పిత, గిరిజన ఐక్యవేదిక సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్, బంజారా అసోసియేషన్ అధ్యక్షులు వివిఎన్‌నాయక్, జాటోత్ ధర్మానాయక్, లావుడియా రాజునాయక్, జవహర్‌లాల్,వంకుడోత్‌వీరన్న నాయక్ పాల్గొన్నారు

# ఏపీ ప్రభుత్వ గౌరవ సలహాదారుగా భారత్ బయోటెక్ ఎండీ.. సుచిత్ర ఎల్ల



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 20

చేనేత, హస్తకళల అభివృద్ధికి గౌరవ సలహాదారుగా సుచిత్ర ఎల్ల నియామకం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ క్యాబినెట్ ర్యాంక్‌లో రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న సుచిత్ర ఎల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలకు సలహాదారుల నియామకాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటికే పలు శాఖలకు సలహాదారులను నియమించిన ప్రభుత్వం, తాజాగా చేనేత, హస్తకళల అభివృద్ధికి గౌరవ సలహాదారుగా భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్లను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. కేబినెట్ ర్యాంకులో సుచిత్ర ఎల్ల రెండేళ్ల కాలానికి ఈ పదవిలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. చేనేత, హస్తకళల అభివృద్ధి రూపకల్పనకు ఆమె నుంచి సలహాలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఏరో స్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహాదారుగా డీఆర్డీఓ మాజీ చీఫ్ జి. సతీష్ రెడ్డి, ఏపీ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ గౌరవ సలహాదారుగా కేపీసీ గాంధీ, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా శ్రీధర పనిక్కర్ సోమనాథ్ నియమితులయ్యారు. వీరి నియామకాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఓటు నమోదు పై విస్తృత ప్రచారం చేయాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట : ఓటు నమోదు పై విస్తృత ప్రచారం చేయాలని,రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్ లను నియమించాలని స్థానిక తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ రాజకీయ నాయకులకు సూచించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయము లో బుధవారం 118 - అశ్వారావుపేట (యస్.టి.) నియోజక వర్గం రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో తహశీల్దార్,సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి వి కృష్ణ ప్రసాద్, మరియు తహశీల్దారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో (18) సంవత్సరములు వయస్సు నిండి ఓటు లేని వారిని ఓటు నమోదు చేసుకునేలా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించమని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేసినారు. అదేవిధంగా మరణించిన వారు డబల్ గా నమోదైన వారి పేర్లను గుర్తించినట్లు అయితే ఫారం %-% 7 ద్వారా బూత్ స్థాయి అధికారులతో విచారణ చేపించి తగు చర్యలు తీసుకోబడునని తెలియజేసినాడు. ఏమైనా సవరణలు ఉన్నచో పాఠం %-% 8 ద్వారా దరఖాస్తు చేసుకోవలసి నది తెలిపినారు. అదేవిధంగా రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో నియోజక వర్గం లో గల 184 పోలింగ్ బూత్ లకు సంబంధించి బూత్ స్థాయిలో బీఎల్ఏ (బూత్ స్థాయి ఏజెంట్ లను నియమించి అట్టి జాబితాను రిజిస్ట్రేషన్ అధికారి కార్యాలయంలో సమర్పించమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నాయబ్ తహశీల్దార్ యస్ డి హుస్సేన్,నాయబ్ తహశీల్దార్ సీ హెచ్ వి. రామకృష్ణ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిదులైన మడకం ప్రసాద్,తుమ్మ రాంబాబు, బుడితి చిరంజీవి,నార్లపాటి శ్రీనివాసరావు, గన్నిన రామకృష్ణ,సత్యవరపు సంపూర్ణ,బండారు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టాను నాయక్ 75 వ వర్ధంతి సందర్భంగా టాను నాయక్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సేవాలాల్ సేన నాయకులు




**హనుమకొండ జిల్లా మార్చ్ 20 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

సేవాలాల్ సేన హన్మకొండ మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ ఈరోజు హనుమకొండ బాలసముద్రం లోని టాను నాయక్ విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించిన సేవాలాల్ సేన నాయకులు సేవాలాల్ సేన అనుమకొండ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి కాలంలో రజాకారులతో భూస్వాములతో వ్యతిరేకంగా టాను నాయక్ పోరాటం చేశారని గుర్తు చేశారు మరియు టాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంకు బండి పై ఏర్పాటు చేయాలని అలాగే ధర్మాపురంలో జరిగిన ఘటనలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి తెలంగాణ సాయుధ పోరాట ఘటనలు అన్ని హైదరాబాద్ సెంటర్లో ఒక మ్యూజియంను ఏర్పాటు చేయాలని మరియు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన కూడా ఇప్పటివరకు ఒక గిరిజన మంత్రిని ఏర్పాటు చేయకపోవడం బాధాకరమైన విషయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయక్ జిల్లా నాయకులు బానోతు సుమన్ నాయక్ సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వీనర్ మోహన్ నాయక్ వీరేందర్ నాయక్ హసన్పర్తి మండల అధ్యక్షులు భూఖ్య రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఉపఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

PRESIDENT, MANDAL PRAJA PARISHAD

| S.No. | ZPP | District | MPP |
|---|---|---|---|
| 1 | Anantapuramu | Anantapuramu | Kanekal |
| 2 | | | Kambaduru |
| 3 | | Sri Satya Sai | Gandlapenta |
| 4 | | | Roddam |
| 5 | | | Ramagiri |
| 6 | Chittoor | Tirupati | Tirupati |
| 7 | | Chittoor | Thavanampalli |
| 8 | | | Sodam |
| 9 | East Godavari | Kakinada | Kakinada Rural |
| 10 | | East Godavari | Biccavolu |
| 11 | | Dr. B.R. Ambedkar konaseema | Katrenikona |
| 12 | Guntur | Bapatla | Pittalavanipalem |
| 13 | | Palnadu | Atchampet |
| 14 | | Guntur | Duggirala |
| 15 | Kurnool | Kurnool | Tuggali |
| 16 | | | Veldurthy |
| 17 | Krishna | NTR | Nandigama |
| 18 | Prakasam | Prakasam | Markapur |
| 19 | | | Tripuranthakam |
| 20 | SPSR Nellore | SPSR Nellore | Vidavalur |
| 21 | Visakhapatnam | Anakapalli | V. Madugula |
| 22 | | | Devarapalli |
| 23 | | | Makavaripalem |
| 24 | | | S. Rayavaram |
| 25 | | Alluri Seetha Ramaraju | G. Madugula |
| 26 | West Godavari | West Godavari | Elamanchili |
| 27 | | | Attili |

VICE-PRESIDENT, MANDAL PRAJA PARISHAD

| S.No. | ZPP | District | MPP |
|---|---|---|---|
| 1 | West Godavari | West Godavari | Attili |
| 2 | | Eluru | Eluru |
| 3 | Krishna | Eluru | Kaikalur |
| 4 | Ananthapuramu | Ananthapuramu | Uravakonda |
| 5 | | | Yellanur |
| 6 | East Godavari | Dr. BR Ambedkar Konaseema | Sakhinetipalli (Both Vice-Presidents) |
| 7 | | | |
| 8 | | | P. Gannavaram |
| 9 | Guntur | Guntur | Guntur Rural |
| 10 | | Palnadu | Karempudi |
| 11 | | | Narasaraopet |
| 12 | Prakasam | Prakasam | Pullalacheruvu |
| 13 | SPSR Nellore | SPSR Nellore | Dagadarthi |
| 14 | Visakhapatnam | Anakapalli | Sabbavaram |
| 15 | | | Chodavaram |
| 16 | Vizianagaram | Vizianagaram | Bhogapuram |
| 17 | YSR | YSR | Khajipeta |
| 18 | | | Vontimitta |
| 19 | | Annamayya | Rayachoty |

Sd/- Nilam Sawhney
State Election Commissioner

To

| Sl. No. | ZPP | District | MPP |
|---|---|---|---|
| 1. | Chittoor | Annamayya | Piler |
| 2. | | Chittoor | Penumuru |
| 3. | East Godavari | Alluri Seetha Rama Raju | Chintoor |
| 4. | | East Godavari | Rangampeta |
| 5. | Guntur | Guntur | Tenali |
| 6. | | Bapatla | Battiprolu |
| 7. | | Palnadu | Muppalla |
| 8. | Prakasam | Prakasam | Yerragondapalem |
| 9. | Kurnool | Kurnool | Krishnagiri |
| 10. | Srikakulam | Vizianagaram | Santhakavity |
| 11. | Visakhapatnam | Visakhapatnam | Pendurthi |
| 12. | West Godavari | East Godavari | Peravali |

Mandal Co - Opted Members

Sd/- Nilam Sawhney
State Election Commissioner

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పదవులను పరోక్ష పద్ధతిలో భర్తీకి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 27న ఉప ఎన్నికలు నిర్వహించనుంది. కడప జెడ్పీ ఛైర్పర్సన్, కర్నూలు జెడ్పీ కోఆప్టెడ్ మెంబర్. ఎంపీపీలు - 28, వైస్ ఎంపీపీలు - 19, మండల ప్రజాపరిషత్లో కోఆప్టెడ్ సభ్యులు - 12. వివిధ జిల్లాల్లో 214 ఉపసర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించనుంది. పదవుల భర్తీకి వేర్వేరుగా 7 నోటిఫికేషన్లు జారీ చేసింది. పూర్తి వివరాలకు ఆయా జిల్లా ఎన్నికల అధికారులను సంప్రదించగలరు.

# మర్కోడు జీసీసీని తనిఖీ చేసిన డీటీ ..



ఆళ్ళపల్లి : ఆళ్ళపల్లి మండలంలోని మర్కోడు గ్రామం జీసీసీని ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఇల్లందు సివిల్ సప్లై డీటీ యాకుబ్ పాషా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో మర్కోడు గ్రామస్తులు జీసీసీ సెల్స్ మెన్ రామకృష్ణ విధులకు సక్రమంగా రావట్లేదని ఫిర్యాదు చేశారన్నారు. అందులో భాగంగా బుధవారం మర్కోడు జీసీసీని తనిఖీ చేయడానికి సేల్స్ మెన్ రామకృష్ణ కు ముందస్తుగా సమాచారం ఇచ్చామని, అయినా గాని జీసీసీకి సేల్స్ మెన్ రామకృష్ణ రాలేదన్నారు. దాంతో ఇల్లందు జీసీసీ మేనేజర్ ఎన్.నరసింహారావు, ప్రజల సమక్షంలో జీసీసీ తాళాలు పగులగొట్టి దుకాణం తెరవడం జరిగిందన్నారు.

# ప్రజా నాయకుడిగా ఈటల రాజేందర్ సేవలు అమోఘం : లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

## ఇటుక బట్టీల కార్మికుల మధ్య ఈటల జన్మదిన వేడుకలు



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఎంపీగా ఉన్న ఈటెల రాజేందర్ సేవలు తరం తరం నిరంతరం, ప్రజల ఆదరణ అభిమానం పొందిన ప్రజా నాయకుడని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పేర్కొన్నారు.మల్కాజ్గిరి ఎంపీ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం కారకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని జూబ్లీ పురం సమీపంలో ఉన్న ఇటుక బట్టి కార్మికులతో మాలోత్ గాంధీ నాయక్ స్థానిక నాయకల ఆద్వర్యంలో కేక్ కట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.తాజాగా ఎంపీ హోదాలో ఉండి కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఈటల రాజేందర్ అందిస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రాము కొండలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


# నేడు వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై ఎస్. సి ఎస్.టి కోర్టులో తుది విచారణ.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 20**

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన వల్లభనేని వంశీ. మరోవైపు వంశీకి బెయిల్ మంజూరుచేయొద్దని కోర్టునకోరినప్రభుత్వ తరఫు న్యాయవాది.

# రేషన్ కార్డులపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 20**

పేదల ఫలాలు ధనికులు అనుభవిస్తున్నారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అనర్హుల రేషన్ కార్డుల రద్దు చేయాలని ఆదేశించింది. రేషన్ కార్డులు ప్రదర్శన కోసమే ఉపయోగిస్తున్నాయని పలు రాష్ట్రాలపై కోర్టు మండిపడింది.

# ఎయిర్ ట్యాక్సీ మేడ్ ఇన్ ఆంధ్రా!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ 20**

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎయిర్ ట్యాక్సీలను పట్టణాలు, నగరాల్లో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గుంటూరుకు చెందిన ఓ యువకుడు ఎయిర్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. 'మ్యాగ్నమ్ వింగ్స్' సంస్థను ఏర్పాటు చేసి ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. ఎయిర్ ట్యాక్సీ పాలసీ ఇంకా డ్రాఫ్టింగ్ దశలోనే ఉంది. విధివిధానాలు అందుబాటు లోకి వస్తే అనుమతుల ప్రక్రియ ప్రారంభం అవుతుంది.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించండి.

**పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్.**

**మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు.**


**సిర్గాపూర్ ఎస్ఐ వెంకట్ రెడ్డి.**





**నివాస్ న్యూస్ నారాయణఖేడ్ ప్రతినిధి**

సిర్గాపూర్ మండలంలోని నేడు 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్-2023(భారతీయ నాగరిక సురక్ష సంహిత) అమలులో ఉంటుందని ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు అనగా సిర్గాపూర్,వాసర్,కడ్పల్, జడ్పిహెచ్ఎస్ లాలో నల్లవాగు(సుల్తానాబాద్)బాలుర గురుకులంలో ఉండడంతో ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.అలాగే మాస్ కాపింగ్ కాకుండా ఉండాలి. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఆరుగురికి మించి గుంపులుగా ఉండరాదు.ఎలాంటి సభలు సమావేశాలు ర్యాలీలు,మైకులు,డీజీలతో ఊరేగింపులు ధర్నాలు,ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్,జిరాక్స్ షాప్ లు, స్టేషన్ అనేది దుకాణాలు మూసివేయాలని సూచించారు. నేపథ్యంలో ప్రజలు,నాయకులు సహకరించాలని సూచించారు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# తుపాకుల కాల్పులతో మరోసారి దద్దరిల్లిన దండకారణ్యం





**చత్తీస్ ఘడ్ నివాస్ న్యూస్ మార్చి 20**

దండకారణ్యంలో మరో సారి తుపాకి కాల్పులతో దద్దరిల్లింది, ఒకే రోజు బీజాపూర్ జిల్లా కాంకేర్ జిల్లాలో వేరు వేరు జరిగిన ఎన్కౌంటర్ లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. అయితే ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాన్ కూడా మృతి చెందినట్లు అధికారులు తొలగించారు. సంఘటన స్థలంలో భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా రిజర్వ్ గార్డ్?కు చెందిన ఒక జవాను మృతి చెందినట్లు అధికారు లు తెలిపారు. బీజాపూర్ జిల్లా గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో గురువారం ఉదయం నుండి భద్రతా బలగాలు అడవుల్లో కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో భద్రతా దళాలకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు తెగబడగా వారిపై భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు.ఎన్ కౌంటర్ ఘటనా స్థలంలో 18 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఎదురుకాల్పులు కొనసాగు తున్నాయని, భద్రతా సిబ్బంది తిరిగి వచ్చిన తర్వాతే పూర్తివివరాలువెల్లడిస్తామనిఅధికారులు చెప్పారు. మావోయిస్టుల నిర్మూలన లక్ష్యంగా చత్తీస్ గఢ్ అడవుల్లో సాగుతున్న ఆపరేషన్ కగార్ తో పచ్చని గిరిజన పల్లెలు రక్తమోడు తున్నాయి.

# ట్రాన్స్ జెండర్ దీపిక హత్య కేసులో పురోగతి!

## శరీర భాగాలను ముక్కలుగా నరికి మూట కట్టిన నిందితుడు

**అనకాపల్లి జిల్లా నివాస్ న్యూస్ మార్చి 20**



అనకాపల్లి జిల్లాలో సంచలనం రేకెత్తించిన సంఘటనలో హత్యకు గురైంది హిజ్రాగా పోలీసులు గుర్తించారు. మృతదేహం కుడిచేతిపై ఉన్న టాటూ ఆధారంగా నాగులాపల్లిలో ఉంటున్న దిలీప్కుమార్ దీపిక అలి యాస్ దీపు అనే హిజ్రాగా తోటి హిజ్రాలు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ హత్య కేసులో నిందితు డిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నట్లు సమా చారం.పోలీసులకు సమా చారం ఇచ్చిన హిజ్రాలు : బెడ్షీట్లో మూటకట్టిన మహిళ శరీర భాగాలు జాతీయ రహదారిపై కశింకోట మండలం బయ్యు వరం వద్ద మంగళవారం కనిపించిన విషయం తెలిసిందే. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చేతికి బంగారు రంగు గాజులు, కుడిచేతిపై టాటూ, కుడికాలుపై పుట్టుమచ్చ ఉన్నట్లు పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ వివరాలు ఆధారంగా నాగులాపల్లిలో ఉంటున్న దీపుగా అనుమానించిన హిజ్రాలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి దర్యాప్తులో విషయం బయటకొచ్చింది. శస్త్రచికిత్స చేయించుకుని హిజ్రాగా : అనకాపల్లి గవర పాలెంలోని ముత్రాసు నాయకుల వీధికి చెందిన దిలీప్కుమార్ నాలుగేళ్ల కిత్రం శస్త్రచికిత్స చేయిం చుకుని హిజ్రాగా మారాడు. కాకినాడకు చెందిన బన్నీ అనే డెలివరీ బాయ్తో ఏర్పడిన పరిచయంతో వీరిద్దరూ నాగులాపల్లిలో ఉంటూ సహజీవనం చేస్తున్నారు. బన్నీ గంజాయికి అలవాటు పడినట్లు తెలిసింది. ఇతనికి మరో హిజ్రాతో సంబంధం ఉండటంతో దానిపై ప్రశ్నించిన దీపుతో తరచూ గొడవలు జరిగేవని తెలిసింది.ఈ నేపథ్యంలో దీపు అడ్డుతొలగించుకో డానికి బన్నీ, మరో హిజ్రాతో కలిసి హత్యచేశారు. శరీర భాగాలను ముక్కలు గా కోసి బయ్యవరం, అనకాపల్లి జాతీయ రహదారిపై తాళ్లపాలెం వంతెన కింద ప్రాంతాల్లో పడేశారని నిందితులు వెల్లడించడంతో మృతదేహం భాగాలను బుధవారం పోలీసులు సేకరించారు. నిందితుడిని ఎన్కౌంటర్ చేయాలంటూ హిజ్రాలు డీఎస్పీ కార్యాలయం, జిల్లా ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. తమకు రక్షణ కల్పించి నిందితుడికి ఉరిశిక్ష పడేలా చూడాలం టూ నినాదాలు చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు కోరారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించా రు. డీఎస్పీ శ్రావణితో మాట్లాడారు.

# పలు మటన్ దుకాణాల పై సౌత్ జోన్ టాస్క్ఫోర్స్ పోలీసుల దాడులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 20 హైదరాబాద్ - మంగళహాట్ పోలీస్టేషన్ పరిధిలో ఏ టు జెడ్ మేకల,గొర్రె మాంసం దుకాణంలో అక్రమంగా నిల్వవుంచిన మాంసం అధిక మాంసం నిల్వవుంచడంతో దుర్వాసన చెందిన మాంసం.. హోల్ సేల్ పేరిట పలు హోటల్స్, పెళ్లిళ్ల శుభకార్యాలకు సప్లై చేస్తున్న మొహమ్మద్ ఆఫ్రోజ్ అనే వ్యక్తి మొహమ్మద్ ఆఫ్రోజ్ ను అదుపులోకి తీసుకున్న టాస్క్ఫోర్స్ పోలీసులు 8లక్షల విలువైన 12 కింటాల మాంసం స్వాధీనం చేసుకున్న పోలీసులు అక్రమంగా నిల్వవుంచిన పాయ, బేజా, తలకాయ, లివర్, కిడ్నీ లాంటి పలు అవయవాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

# విశాఖ స్టేడియానికి వైఎస్ పేరు తొలగింపు!



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 20**

అధికారం ఉంది కదా ప్రతీ దానికి వైఎస్ఆర్ పేరు తగిలించుకున్నారు నాటి ప్రభుత్వ పెద్దలు. ఇప్పుడు వాటిని తొలగించే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. ప్రభుత్వానికి నేరుగా సంబంధం లేకపోయినా వివిధ సంస్థలకు వైఎస్ఆర్ పేరు పెట్టారు. అలాంటి వాటిలో విశాఖలోని అంతర్జాతీయ స్టేడియం ఒకటి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కు చెందిన స్టేడియానికి వైఎస్ఆర్ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరు తొలగిస్తూ ఏసీఏ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి ఏసీఏ–వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అనే పేరు ఉండేది. ఇక నుంచి ఏసీఏ–వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంగా ఉంటుంది. ఈ మేరకు పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ మ్యాచులు జరగనున్న సమయంలో ఈ మార్పులు చేశారు. వైఎస్ఆర్ కు క్రికెట్ కు సంబంధం లేదు. స్టేడియానికి..వైఎస్‌కు సంబంధం లేదు. కానీ వైఎస్ చనిపోయిన తర్వాత ప్రతీ దానికి వైఎస్ పేరు పెట్టుకుంటూ పోయారు. విశాఖ స్టేడియానికీ అలాగే పేరు వచ్చి చేరింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీఏను కూడా విజయసాయిరెడ్డి లాక్కున్నారు. అప్పట్లో గోకరాజు గంగరాజు అధ్యక్షుడిగా ఉండేవారు. ఆయనతో పాటు పాలకమండలి మొత్తాన్ని తప్పించి విజయసాయిరెడ్డి ..తన అల్లుడు, అకౌంటెంట్లకు చాన్సిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణల భయంతో రాజీనామా చేశారు. కేశినేని చిన్ని ఇప్పుడు అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

# రేపటి నుంచి 10వ తరగతి పరీక్షలు షురూ



**భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ మార్చి 20**

తెలంగాణ పదో తరగతి పరీక్షలు ఈనెల 21 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జరగనున్నాయి, ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది,పరీక్షలు నిర్వహణకు సంబంధించి హాల్ టికెట్లను కూడా పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో తీసుకు వచ్చింది, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే ఈ పరీక్షలకు 5,09403 మంది విద్యార్థు లు హాజరుకానున్నారు దీనికోసం 2,650 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది, ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వ హించనుంది. తాజాగా ఎస్ఎస్సీ బోర్డు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం. మార్చి 21వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22వ తేదీన సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24వ తేదీన ఇంగ్లీష్, మార్చి 26వ తేదీన మ్యాథ్స్, మార్చి 28వ తేదీన ఫిజిక్స్, మార్చి 29వ తేదీన బయాలజీ, ఏప్రిల్ 2వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు నిర్వహించను న్నారు.అలాగే..ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్–1 లాంగ్వేజ్ పరీక్ష, ఏప్రిల్ 4న ఒకేషనల్ కోర్సు పేపర్–2 లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించ నున్నారు.

# రాజాసింగ్ కు పొంచి ఉన్న ముప్పు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 20**

తెలంగాణ బీజేపీ ఫైర్ బ్రాండ్, ఎమ్మెల్యే రాజాసింగ్ కు పోలీసులు నోటీసులు ఇవ్వడం సంచలనం రేపుతోంది. భద్రత వ్యవహారాల్లో నిర్లక్ష్యం తగదంటూ రాజాసింగ్ కు పోలీసులు లేఖ రాశారు. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మరోసారి సూచించారు. ఎక్కడికైనా వెళ్తే బుల్లెట్ ప్రూఫ్ వాహనం, సెక్యూరిటీని వినియోగించుకోవాలన్నారు. రాజాసింగ్ ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్న సంగతిని గుర్తు చేశారు.

# వరుసగా 4 రోజులు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 20**

ఈనెల 22 (నాలుగో శనివారం) 23 (ఆదివారం) 24, 25 బ్యాంకుల సమ్మె బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ( ఐ బి ఏ)తో జరిగిన చర్చలు విఫలమవడంతో బ్యాంక్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 (సోమ, మంగళవారం) బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది.

# చంద్రబాబు నాయుడు గారిని ల ఉద్దేశించి బిల్ గేట్స్ చేసిన ట్వీట్, మరింత ఇన్స్పిరేషన్ ఇస్తుంది




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

ఎంతోమందికి. ఎన్నో కంపెనీలు తమ లాభాల్లో కొంత సామాజిక కార్యక్రమాలకు వెచ్చిస్తాయి. బిల్ గేట్స్ లాంటి మరెంతోమంది ప్రపంచ కుభేరులు తమ మలి జీవితాలలో దాతృత్వానికి పెద్ద మొత్తంలో వెచ్చించడానికి ముందుకు వస్తున్నారు. వారు చేసే ఖర్చుకు బాధ్యతగా స్పందించే నాయకులు వుంటే.. మరింత ఉత్సాహంతో ఎంతోమంది ముందుకు వస్తారు. ఇలాంటి వారితో కలిసి, సమాజంలోని దరిద్రాన్ని కడిగిపారేసి, జీరో పావర్టీ దిశగా చూడాలని కంకణం కట్టుకున్న నాయుడి విజన్ 2047 మీద ఎంతోమంది ఆలోచిస్తున్నారు. ఇలా టెక్నాలజీ నుండి రకరకాలుగా సాయం అందించడానికి ముందుకు వస్తున్నారు. అందులో నాయుడి స్నేహితుడు అపరకుబేరుడు ఆంధ్రాకు అండగా అండగా రావడం, మన అదృష్టం.

బిల్ గేట్స్ ట్వీట్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో సమావేశమై, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ( బి ఎం జి ఎఫ్) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిస్తున్న ఆవిష్కరణాత్మక దృక్పథానికి మద్దతు అందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని గొప్ప కార్యక్రమాలకు ఎదురుచూస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ ట్వీట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పట్ల గేట్స్ ఫౌండేషన్ చూపిస్తున్న నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుంది. ఇది రాష్ట్ర ప్రజల కోసం మరింత ప్రగతిని తీసుకురావడానికి ఒక గొప్ప అడుగు.

# అసెంబ్లీ సిబ్బంది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ఫొటోలు



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

ఏపీ ఉప ముఖ్యమంత్రి తో ఫోటోలు తీయించుకునేందుకు ఉత్సాహం చూపారు. వారిని నవ్వుతూ పలకరించి ఆయన ఫోటోలు ఇచ్చారు

# ఏపీ అసెంబ్లీ నిరవధిక వాయిదా..

హైదరాబాద్ : ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. 15 రోజులు పాటు జరిగిన ఈ సమావేశాల్లో 9 బిల్లులకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 85 గంటల 55 నిమిషాల పాటు వివిధ బిల్లులపై చర్చించారు. రాష్ట్ర బడ్జెట్ తో పాటు పలు బిల్లులపై వాడీవేడీగా చర్చించారు. సహకార బ్యాంకుల అవకతవకలపై సభా సంఘాన్ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చివరి రోజు ఏపీ అసెంబ్లీతో పాటు శాసన మండలిలోనూ ఎస్సీ వర్గీరణ బిల్లును ప్రవేశ పెట్టారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో తెలుగుదేశంతో పాటు జనసేన మద్దతు తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబుతో సహా పలువురు సభ్యులు మాట్లాడారు.

# యువతిపై దాడి...అత్యాచార యత్నం ముగ్గురిపై కేసు నమోదు




**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ మార్చి 20**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో యువతిపై దాడి చేసి శారీరకంగా కలవాలని బెదిరించి గాయపరిచిన ఘటన జరిగింది. ఈ కేసులో ఇద్దరు యువకులతో పాటు ఒక మహిళతో కలిపి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ముత్తయ్య బుధవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని స్వామి రోజాకు బాధిత మహిళ స్నేహితురాలు అని ఆమెకు రోజా వల్ల తన స్నేహితుడు నూక తొట్టి ప్రమోద్ కుమార్ తో ఇటీవల పరిచయం ఏర్పడిందన్నారు. అలా ప్రమోద్ కుమార్ తో యువతీకి సాన్నిహిత్యం ఏర్పడిందన్నారు. ఇలా ఆమెతో స్నేహం పెంచుకొని ఈనెల 7న యువతిని మధ్యాహ్న వేళ కలిసిన ప్రమోద్ కుమార్ మాట్లాడుకుందామంటూ చెప్పి అమాయకపు మాటలతో నమ్మించి పట్టణం లోని ఎస్ వి లాడ్జికి తీసుకువెళ్లి కబుర్లు చెబుతూ యువతికి మద్యం తాగించి మత్తులోకి జారుకోగానే ఆమెపై అఘాయిత్యం చేసి ఆమె నగ్నంగా ఉన్న ఫోటోలు సెల్ ఫోన్ ద్వారా చిత్రీకరించి తాను ఎప్పుడు రమ్మంటే అప్పుడు తన వద్దకు వచ్చి కలుస్తుండాలని లేకపోతే తనతో కలిసి ఉండగా తీసిన ఆమె అశ్లీలంగా ఉన్న ఫోటోలు బయట పెట్టి పరువు తీస్తానని బెదిరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత ఈనెల 18న యువతి స్నేహితురాలైన స్వామి రోజా నూక తోట్టి ప్రమోద్ కుమార్ తో పాటు మరొక స్నేహితుడు లచ్చిమల్ల హరీష్ తో కలసి బాధిత యువతిని సరదాగా అలా వెళ్దొద్దామంటూ కారులో ఎక్కిం చుకొని పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రాంతంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకు వె ళ్లారన్నారు. అక్కడ రోజా బాధిత యువతిని నూక తొట్టి ప్రమోద్, లచ్చిమల్ల హరీష్ లతో శారీరకంగా కలవాలని కోరగా అందుకు ఆమె నిరాకరించడంతో ముగ్గురు కలిసి దాడి చేసి గాయపరిచారని బాధిత యువతి ఫిర్యాదు చేయగా నిందితులైన స్వామి రోజా, నూక తొట్టి ప్రమోద్ కుమార్, లచ్చిమల్ల హరీష్ లపై కేసును నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం.

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్**



మార్చి 20 ఎన్నికల్లో ఇచ్చిన మాటకి కట్టుబడి ఎస్సీ వర్గీకరణ..గతంలో వర్గీకరణ చేసిన ఘనత చంద్రబాబుదే. సబ్‌ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించిన ఘనుడు జగన్.. గతంలో ఎన్నడు లేని విధంగా రూ.143 కోట్లతో హాస్టళ్లలో మరమ్మతులు చేస్తున్నాం. రాష్ట్రంలో కొత్తగా 30 ఎస్సీ హాస్టళ్ల నిర్మాణం : మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి.

# శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన హోంమంత్రి అనిత




ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్

మార్చి 20 ప్రతిపాదనకు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్మరించిన హోంమంత్రి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాన్ని బోధించే మతం నాకిష్టం. న్యాయమెల్లప్పుడూ సమానత్వం, పరిహారం, నిష్పత్తి అని రేకెత్తించింది. సంక్షిప్తంగా న్యాయం అనేది స్వేచ్ఛ, సమానాత్వం, సౌభ్రాతృత్వానికి మారుపేరు"లి 1996లో న్యాయమూర్తి రామచంద్రరాజు కమిషన్ నేతృత్వంలో ఎస్సీ ఉపకులాలను నాలుగు వర్గాలుగా విభజన

ఏ కేటగిరి కింద రెల్లీ మరియు 12 ఉపకులాలు

బీ కేటగిరిలో మాదిగతో పాటు 18 ఉపకులాలు

సీ కేటగిరి కింద మాల మరియు 25 ఉపకులాలు

డీ కేటగిరి కింద 4 ఆది ఆంధ్ర సహా ఉపకులాలు

కులం, ఆ సమూహం తగిన ప్రాధాన్యం పొందలేకపోవడానికి వెనుకబాటు తనానికి కారణమని రాష్ట్రం నిరూపిస్తే ఉపకులాల విభజనకు అవకాశం ఏక సభ్య కమిషన్ ప్రధాన సిపార్సులను సభ ముందుకు తీసుకొచ్చిన హోంమంత్రి కమిషన్ నివేదికను అధ్యయనం, ప్రభుత్వ సూచనలు, సిఫారసులకు మంత్రుల నేతృత్వంలో కమిటీని నియమించిన ప్రభుత్వం మంత్రుల కమిటీలో సభ్యులుగా డోలా బాల వీరాంజనేయస్వామి, అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరిన హోంమంత్రి అనిత ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా వివరణ కావాలన్నా సిద్ధంగా ఉన్నామన్న హోంమంత్రి ఎలాంటి సమాధానం లేకపోయేసరికి ఎస్సీ వర్గీకరణ తీర్మానానికి మండలి ఆమోదం

# ముగిసిన ఇంటర్ "ద్వితీయ" సంవత్సరం పరీక్షలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అశ్వారావుపేట :ఈ నెల 5 వ తేది బుధవారం ప్రారంభం అయిన పరీక్షలు గురువారం తో ముగిసాయి. దీంతో ఈ ఏడాది ఇంటర్మీడియట్ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ముస్లిం మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల,వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాల ల్లో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో ఈ మూడూ కళాశాల తో పాటు దమ్మపేట మండలంలోని మందలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల,దమ్మపేట లోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాల,అంకంపాలెం గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాల విద్యార్ధులు పరీక్షలు రాస్తున్నారు. ఈ మూడు కేంద్రాల్లో,ఆరు కళాశాల లు నుండి ద్వితీయ సంవత్సరం రసాయనిక శాస్త్రం,కామర్స్,వృత్తి విద్యా కోర్సుల పరీక్షలకు 741 మంది హజరు కావాల్సి ఉండగా 728 మంది హాజరు అయ్యారు.13 మంది పరీక్షలకు దుమ్మా కొట్టారు. ఆయా పరీక్షల కేంద్రాలకు సీఎస్ (చీఫ్ సూపరింటెండెంట్),డీఓ(డిపార్ట్ మెంట్ ఆఫీసర్), కస్టోడియన్ లుగా అల్లు అనిత, జెడ్.ఉషా రత్నం, కే.రవీంద్రబాబు, ఎం.ఝాన్సీ లక్ష్మి, బి.సంగీత, బి.కుమారస్వామి, డి.నరసింహారావు లు విధులు నిర్వహిస్తున్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈసీ చైర్మన్, డీఐఈఓ హెచ్.వెంకటేశ్వరరావు మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసారు.

# రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కొమురంభీమ్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులు, తీవ్రగాలులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## అమరావతి :స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని దగ్గరుండి కార్ ఎక్కించిన మంత్రి నారా లోకేష్.





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 20**

సభ నుంచి ఒకరి తర్వాత మరొకరుగా బయటకు వచ్చిన లోకేష్, అయ్యన్నపాత్రుడు. ముందు వెళ్తున్న మంత్రి నారా లోకేష్ ను లోకేష్ అంటూ లాబీలో పిలిచిన సభాపతి. స్పీకర్ వద్దని వాదిస్తున్నా కార్ డోర్ తీసి అయ్యన్నపాత్రుడు ని ముందు సీటులో కూర్చోపెట్టి పంపిన మంత్రి లోకేష్.

## ఇసనాక కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండ్రెడ్డి



నెల్లూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్చి 20 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు విజయ డెయిరి మాజీ డైరెక్టర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసనాక సునీల్ కుమార్ రెడ్డి ఇటీవల కాలంచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తో కలిసి నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి గురువారం కొడవలూరు మండలం యల్లాయిపాలెం గ్రామంలోని ఇసనాక కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇసనాక కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు చిమటా శేషగిరి, వైసిపి నాయకులు బట్టేపాటి నరేంద్ర రెడ్డి, అడపాల మోహన్ కృష్ణ, దేవిరెడ్డి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షాపుల లీజు ద్వారా 54,22,000/- ఆదాయం



అమరావతి**నివాస్ న్యూస్ ప్రతినిధి** శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గురువారం వివిధ షాపుల లీజు హక్కునుకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు.సదురు బహిరంగ వేలం పాటలు ద్వారా రూ. 54,22,000/-లు వచ్చాయని ఆలయ ఈవో సునీల్ కుమార్ తెలిపారు. గత సవంత్సరం రూ. 49,44,000/-లు కంటే రూ. 4,78,000/-లు ఆదాయం అధికముగా వచ్చిందన్నారు . సదురు బహిరంగ వేలం పాటలకు పర్యవేక్షణ అధికారిగా ఇ. సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వహణా ధికారి, పెదకూరపాడు గ్రూప్ టెంపుల్స్ వారు ప్రత్యేక బాధ్యతులు నిర్వహిం చియున్నారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం - ఎమ్మార్పీఎస్



అమరావతి: **నివాస్ న్యూస్ ప్రతినిధి** అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణనకు మంత్రి వర్గం ఆమోదం పై అమరావతి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు పేరు పోగు వెంకటస్వామి మాదిగ హర్షం వ్యక్తం చేశారు. గురు వారం తన నివాసంలో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు.సీఎం చంద్రబా బు వర్గీకరణకు మద్దతు తెలిపి దళిత పక్షపాతి అని మరోసారి నిరూపించు కున్నారని ఆయన అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి సీఎం ఎస్సీల పక్షపాతి అయ్యారని వెంకటస్వామి అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై హర్షం తెలిపిన ఎమ్ ఎస్ ఎఫ్



పెదకూరపాడు: **నివాస్ న్యూస్ ప్రతినిధి** అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణనకు మంత్రి వర్గం ఆమోదంపై పలనాడు జిల్లా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి కంచర్ల జాన బాబు మాదిగ హర్షం వ్యక్తం చేశారు.గురువారంతన నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సీఎం చంద్రబాబు వర్గీకరణకు మద్దతు తెలిపి దళిత పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని ఆయన అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి సీఎం ఎస్సీల పక్షపాతి అయ్యారని జాన బాబు మాదిగ అన్నారు.

## టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



కందుకూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్చి 20:- టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు నందు ఈరోజు ప్రపంచ పక్షుల దినోత్సవం, కళాశాల యొక్క జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడుతూ పిచ్చుకలు మానవుల యొక్క స్నేహితులని, పర్యావరణ సమతుల్యతకు పిచ్చుకలు ఎంతో దోహద పడుతున్నాయని తెలియజేశారు. ఈనాడు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం వలన పిచ్చుకలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని తెలియజేశారు. కళాశాలలో పిచ్చుకల పరిరక్షణకు గుళ్ళు ఏర్పాటు చేసి, గింజలు, నీళ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జంతు శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఐ అనూష మాట్లాడుతూ పిచ్చుకలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పిచ్చుకల దినోత్సవం ఏ సందర్భంగా ప్రారంభించారో, ఆ స్ఫూర్తిని కొనసాగించి, గ్రామీణ ప్రాంతాల్లో పిచ్చుకలను కాపాడుకోవాల్సిన ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులు అందరూ వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, అధ్యాపకులు డాక్టర్ ఎన్వి శ్రీహరి,డాక్టర్ కే సుజాత, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి, శ్రీమతి జే జ్యోతి, శ్రీ జి బ్రహ్మయ్య తదితరులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రాజెక్టులో పోలీసు చెకోపోస్టును ప్రారంభిస్తున్న ఎస్ఈ కె.వేంకటరమణ....



రెంటచింతల**నివాస్ న్యూస్ ప్రతినిధి** రెంటచింతల,( మార్చి 20 ): విద్యుత్ ప్రాజెక్టు భద్రతే లక్ష్యం గా పనిచేయాలని రేయింబవళ్లు ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉండాలని సత్రశాలలోన నాగార్జునసాగర్ టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ కె.వెంకటరమణ కోరారు. గురువారం పవర్ హౌస్ సమీపంలో నూతనంగా నిర్మించిన పోలీసు చెక్ పోస్టును ప్రారంభించారు. ఈ చెక్ పోస్టులో వుండే సిబ్బంది సందర్శకుల రాకపోకలను తప్పని సరిగా పూర్తి చిరునామాతో రికార్డులో నమోదు చేయాలన్నారు.ప్రస్తుతం ఇక్కడ ఎస్పీఎఫ్(స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) సిబ్బంది 17 మంది, జెన్కో సెక్యూరిటీ సిబ్బంది ఆంధ్రావైపు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు, ఈఈ సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఏడిఈ రత్తయ్య, సుబ్బారావు, జీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 103 కొత్త స్కానర్లు వచ్చేశాయ్ ...

రెంటచింతల**నివాస్ న్యూస్ ప్రతినిధి** రెంటచింతల, (మార్చి 20) సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో భాగంగా వేలి ముద్రలు పడక లబ్దిదారులు పడుతున్న ఇబ్బంది లను పరిశీలించిన కూటమి ప్రభుత్వం సచివాలయాలకు కొత్త స్కానర్లను అందచేసినట్లు ఎంపీడీవో కె.సరోజనిదేవి చెప్పారు.మండలంలో 11 గ్రామ పంచాయతీలకు గాను 103 వచ్చాయని వాటన్నింటిని పెన్షన్ పంపిణీ చేసే ఉ ద్యోగులకు అందచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# రెవిన్యూ - ఫారెస్ట్ భూ సమస్యను పరిష్కరించాలి

### రెవిన్యూ ద్వారా పట్టా పొంది సాగు చేసుకుంటున్న రైతులను ఆదుకోవాలి
### సీఎం అభిమానించే అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి
### ఏపీ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే ఆదిమూలం



సత్యవేడు **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రజా సమస్యలపై మరోసారి తన గళాన్ని వినిపించారు. గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తన సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో రైతులు, రెవెన్యూ శాఖ నుండి పట్టా పొంది, అభివృద్ధి చేసుకొని సాగు చేసుకుంటు న్నారన్నారు. ఇలాంటి భూములను రిజర్వు ఫారెస్ట్ అధికారులు తమవంటూ ఉన్నపలంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఈ భూములకు సదరు రైతులు విద్యుత్ శాఖ నుండి విద్యుత్ స్తంభాలు, మీటర్లను సైతం ఏర్పాటు చేసుకొని సాగు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే సభలో వివరించారు. ప్రధానంగా కేవీబి పురం మండలంలో కళత్తూరు, వేములపాడు, వగత్తూరు గ్రామాలతో పాటు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఇలాంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందులో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. రెవిన్యూ పట్టా పొంది సాగు చేసుకుంటూ ఉన్న రైతుల భూములను వదిలేసి, ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకోవచ్చని, ఆక్రమణదారులపై కేసులు పెట్టినా తమకు అభ్యంతరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే శ్రీసిటీ లోని కంపెనీలకు వెళ్ళే రోడ్డు వేయడానికి ఫారెస్ట్ భూములు అంటూ అభ్యంతరం తెలిపితే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రూ.6.00 లక్షలు నిధులు మంజూరు చేసి హీరో, అపోలో కంపెనీలకు దారి సౌకర్యం కల్పించానని ఎమ్మెల్యే వివరించారు. ఇది ప్రధానమైన సమస్య అయినందున ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నించానన్నారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల అటవీ, రెవిన్యూ శాఖల మంత్రులు కూర్చొని మాట్లాడి రెవిన్యూ పట్టాలు పొంది అభివృద్ధి చేసుకొని సాగు చేసుకుంటున్న భూముల జోలికి వెళ్లకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, మన ప్రభుత్వం ద్వారా రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిమానించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే విన్నవించారు.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మన దేశం తో పాటు విదేశాలలో సైతం ఘనంగా నిర్వహిస్తున్నారన్న సంగతిని ఎమ్మెల్యే సభకు గుర్తు చేశారు. ఈ సభలో 36 మంది ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు ఉన్నామని, మేమంతా ఆ మహనీయుడు అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ వల్లే ఈ సభకు రాగలిగామని ఎమ్మెల్యే స్మరించుకున్నారు. ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రభుత్వం వారోత్సవంలా, అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు.

# షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

- అసెంబ్లీలో ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి
- గత ఎమ్మెల్యే కమిషన్ల కోసం బకాయిలు నిలిపివేశారు
- బకాయిలు చెల్లించి, భూమిని సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్చి 20 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఈరోజు అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరులో 124 ఎకరాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులకు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆమె కోవూరు షుగర్ ఫ్యాక్టరీ అంశంపై మాట్లాడారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకుని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆమె విజ్ఞప్తి చేశారు కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో గతంలో మూడు వేల మంది కార్మికులుపనిచేసేవారన్నారు. వారిలో చాలామంది ఇప్పటికే మరణించారని చెప్పారు. పనిచేసిన కార్మికుల జీతాల బకాయిలు రూ.20 కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యే అని చెప్పుకుతిరిగే మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కమిషన్ల కోసం కార్మికుల బకాయిలు చెల్లించకుండా నిలిపివేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికుల బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా 124 ఎకరాల షుగర్ ఫ్యాక్టరీ భూములను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకునే వీలుందని, ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చామన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని, ఇందులో సరైన మౌలిక సదుపాయాలు లేక కంపెనీలు సరిగా రావడం లేదన్నారు. సెజ్‌లో సదుపాయాలు కల్పిస్తే పరిశ్రమలు తరలివచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని, ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# పౌష్టికాహారం ప్రాముఖ్యత పై అంగన్వాడీలకి అవగాహన

## మూడు రోజుల శిక్షణ కార్యక్రమం,





ఎటపాక **నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్చ్ 20 జ్యోతి ప్రజ్వలన చేసిన సిడీపీఓ విజయ గౌరి తేదీ: 20.03.2025 నుంచి 22.03.25 వరకు పౌష్టికాహారంపై దృష్టి సారించడంతోపాటు ప్రీస్కూల్ విద్య నాణ్యతను మెరుగుపరచడానికి అంగన్వాడీ కార్యకర్తలకు కేజీబీవీ ఎటపాక నందు ఫోషన్ భి పడాయి భి శిక్షణ కార్యక్రమంని సీడీపీఓ శ్రీమతి పి విజయ గౌరి గారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్యాచ్ కు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ల ద్వారా పౌష్టికహారం ప్రాముఖ్యత, నవచేతన మోడల్ గృహ సందర్శనలు, ఆదర్శిలా ప్రిస్కూల్ విద్య, గ్రోత్ మానిటరింగ్, అభివృద్ధి డోమైన్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పై మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్, నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కరికులమ్ (3-6 సంవత్సరాలు) 2024 మరియు నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ స్టిమ్యులేషన్ ఫ్రేమ్ వర్క్ (పుట్టుక నుండి 3 సంవత్సరాలు) 2024 యొక్క సిఫార్సులకు అనుగుణంగా శిక్షణ ప్రణాళిక చేయబడిందని, అంగన్వాడీలలో విద్య నాణ్యతను మెరుగు పరిచే లక్ష్యంతో ఫోషన్ భి పడాయి భి శిక్షణ జరుగుతుంది

అని లు ఏ ఆటంకాలు లేకుండా 3 రోజుల శిక్షణ పూర్తి చెయ్యాలని అంగన్వాడీ కార్యకర్తలు అందరూ హాజరై శ్రద్ధగా ట్రైనింగ్ అవ్వి ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని జ్యోతి ప్రజ్వాలణం చేసి సీడీపీఓ గారు కోరారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ పి. విజయగౌరీ గారు, పర్యవేక్షణ అధికారులు ప్రియాంక, రాధ, పార్వతి, బీపీసీ రమణమ్మ యూడీసీ మురళి రవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గున్నారు.

## రాయలసీమ సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి



కడప:**నివాస్ న్యూస్ ప్రతినిధి**రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. మిషన్ రాయలసీమను అమలు చేయాలని కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తాగునీరు,సాగునీరు, విద్య,ఆరోగ్య రంగాలు, ఉపాధి, వ్యవసాయం, పండ్ల తోటల సాగు వంటి కీలకరంగాలకుతక్షణప్రాధాన్యతఇవ్వాలని చేశారు. రాయలసీమను విత్తన రాజధానిగాప్రకటించి,కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా,కియా, ఇసుజు వంటి ప్రధాన కంపెనీలను ఆకర్షించి రాయలసీమను ఆటోమొబైల్ హబ్‌గా మార్చాలని సూచించారు.

# క్వింటా మిర్చికి రూ.21వేలు మద్దతు ధర ప్రకటించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కౌలురైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయాలి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిపిఐ డిమాండ్.

క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 20. క్వింటా మిర్చికి రూ.21వేలు మద్దతు ధర ప్రకటించి నేరుగా కౌలు రైతుల నుంచే కొనుగోలు చేసి ఆదుకోవాలనిహా పెదకూరపాడు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కంచేటి పెద్దబ్బాయిహా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హారైతు సంఘం సిపిఐ బృందం ఆధ్వర్యంలోహా పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని పిసపాడుహా ఎర్రబాలెం 88 తాళ్లూరు,హా ఎర్రబాలెం గురువారంహా గ్రామాల్లో పర్యటించి మిర్చి పొలాలను,కల్లోని మిర్చిని పరిశీలించి మిర్చి ధరల గురించి రైతులను,కౌలురైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఒక ఎకరంలో మిర్చి పంట పండించడానికి రూ.2,52,500లు

పైన అవుతుందని ఎకరానికి రూ.50వేలు ముందస్తుగా కౌలు చెల్లించాలని రైతులు వాపోయారు . మిరపనారుకు రూ.22,500లు ఖర్చు అవుతుందన్నారు. ఎరువులు, పురుగు మందులకు సుమారు రూ.80 వేలు పై మాటే ఖర్చువుతుందన్నారు. దుక్కికి రూ.40వేలు, కూలీలకు రూ. 40వేలు,మొత్తం పెట్టుబడికి వడ్డీ రూ.20వేలు పైబడి చెల్లించాలన్నారు.నకిలీ మిరపనారు, కల్తీ పురుగుమందులు, నాణ్యతలేని ఎరువులు మరియు పర్యావరణంలో వచ్చిన మార్పుల వల్ల వైరస్ తెగుళ్ళు వల్ల పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోతుందని అని చెప్పారు. ఎకరానికి 20 క్వింటాలు రావాల్సి ఉండగా కేవలం 12 క్వింటాల లోపే దిగుబడి వస్తుందన్నారు.వచ్చిన పంటకుహా కూడా నాణ్యత లేదని కళ్ళాల్లో ఉన్న క్వింటా మిర్చిని రూ.9వేలు నుంచి రూ.10వేలకు మించి అడగడం లేదన్నారు.దీని వల్ల కనీసం ఖర్చులు కూడా రావట్లేదని



ఆవేదన వెలబుచ్చారు. గుంటూరు మార్కెట్ తీసుకెళ్తే క్వింటాలకు రూ.1000లు రవాణా చార్జీలుహా అవుతున్నాయన్నారు.మార్కెట్లో వివిధ రకాల పేరులతోహా క్వింటాలకు రూ.450లుహా చొప్పునహా వసూళ్లు చేస్తున్నారని జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు భైర పట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ సిపి కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాండు ఆకుల శ్రీనివాసరావు రైతు నాయకులు రామయ్య, నాగేశ్వరరావు, మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ వర్గాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విస్మరించారు : మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష

కడప నివాస్ న్యూస్ ప్రతినిధి ఇంత కష్టపడి సాధించిన ఎంబర్కెషన్ పాయింట్ తీసేయడం బాధాకరమై మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం మాత్రమే అన్నారు. మైనార్టీ వర్గాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తన నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజాద్ భాష మాట్లాడారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళే వారికి విజయవాడ నుండి ఎంబార్కేశన్ పాయింట్ తొలగించారు అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో ఎంతో ప్రయాసలతో, కష్టపడి ఇక్కడ పాయింట్ సాధించాము అని చెప్పారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల విజయవాడ ఎంబర్కె పాయింట్ తొలగించారన్నారు. గతంలో మన రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్లాలంటే వేరే ప్రాంతాల నుండి వెళ్ళేవారు తెలిపారు. 2019 లో కూడా హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హాజీలు యాత్రకు వెళ్లారు. అప్పట్లో తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్ర హాజీలకు సరైన సదుపాయాలు



కల్పించలేదు అన్నారు. ఆ తర్వాత మన రాష్ట్రం నుండే హాజీలను హజ్ యాత్రకు పంపించాలని అప్పటి సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది అని తెలిపారు. 2020లో మన రాష్ట్రం విజయవాడ నుండి ఎంబార్కేశన్ పాయింట్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. 2020, 2021 రెండేళ్లు కరోనా నేపథ్యంలో హజ్ యాత్ర జరగలేదు. 2022 లో కూడా తక్కువ మందిని మాత్రమే అక్కడి ప్రభుత్వం అనుమతించింది. 2023 లో కేంద్ర ప్రభుత్వానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం లేఖ రాయడం జరిగింది. 2023 లో మన రాష్ట్రం నుండి విజయవాడ ఎంబర్కేశాన్ పాయింట్ నుండీ 1813 మంది హజ్ యాత్రకు వెళ్లారు అని తెలిపారు. అదనపు భారాన్ని అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఉత్తర్వులు జారీచేసింది. విలేకరుల సమావేశంలో మాజీ హజ్ కమిటీ ఛైర్మన్ గౌసులాజం, మాజీ ఛైర్మన్ కరిముల్లా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జాపుల్లా, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అస్మతుల్లా, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాస్, జిల్లా కార్యదర్శి చాంద్ బాషా, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ రిజ్వాన్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం, నాయకులు రాయల్ బాబు, చాంద్ అలీ,సలీం సాహెబ్, భాన్న ఉన్నారు.

# గడిచిన 8 నెల్లలో గంజాయి నిర్మూలనకు సమూలన మార్పులు

శ్రీకాకుళం : నివాస్ న్యూస్ ప్రతినిధి విశాఖపట్నం రేంజ్ పరిధిలో గడిచిన 8 నెల్లలో గంజాయి నిర్మూలనకు సమూల మార్పులు తీసుకువచ్చామని, గంజాయితో అక్రమ ఆస్తుల సంపాదని జప్తు చేస్తామని విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి ఐపిఎస్ హెచ్చరించి, యువత మత్తు పదార్థాలు కు బానిసై అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. 226 గంజాయి కేసులలో 7378 కేజీల గంజాయిని డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రేంజ్ డీఐజీ నిర్వీర్యం చేశారు. ఆంధ్రప్రదేశ్ గౌరవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ హరీష్ కుమార్ గుప్త ఐపీఎస్ ఆదేశాల మేరకు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాల పోలీసులు వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని ఈరోజు శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం, పాత కుంకాము గ్రామం పరిధిలో ఉన్న రైన్ బో ఇండస్ట్రీ వద్ద డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రేంజ్ డీఐజీ శ్రీ గోపినాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకల్ జిందాల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి వారు గంజాయి ధ్వంస నిర్వీర్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ.. విశాఖపట్నం రేంజ్ పరిధిలో గడిచిన కొద్దీ రోజుల్లా వివిధ కేసులలో పట్టుబడిన, స్వాదీనం చేసుకున్న గంజాయిని నిర్వీర్యం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాలో మొత్తానికి 226 కేసులలో 7378 కేజీల గంజాయిని శాస్త్రీయ పద్దతిలో నిర్వీర్యం చేస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరంలోని రేంజ్ పరిధిలో మొదటి దశలో అనకపల్లి జిల్లాలో జనవరి నెలలో 34.419 కేజీల గంజాయి, 39.4 లీటర్ల హాషిష్ ఆయిల్, రెండవ దశలో ఏఎస్ఆర్ జిల్లాల్లో ఫిబ్రవరి నెలలో 3075 కేజీల గంజాయిని, 25.5 లీటర్ల హాషిష్ ఆయిల్ నిర్వీర్యం చేయడం జరిగిందని తెలిపారు. మూడువ దశలో నేడు శ్రీకాకుళంలో డిస్పోజెల్ చేస్తున్నామని తెలిపారు. గడిచిన 8



నెలల కాలంలో గంజాయిని పూర్తీ స్థాయిలో నిర్మూలన చర్యలలో భాగంగా 524 కేసులలో 31768 కేజీల గంజాయిని, 12.05 లీటర్ల హాషిష్ ఆయిల్, 372 వాహనాలు సీజ్ చేసి 2050 మంది నింతుల్ని అరెస్టు చేయగా అందులో 575 మంది ఇంటర్ స్టేట్ నిందితులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు ప్రణాళికలో రేంజ్ పరిధిలో గల ఒడిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణా జరుగుతుంది అని గుర్తించి 24 అంతర్ రాష్ట్ర సరిహద్దుగా, 15 జిల్లాల సరిహద్దుగా ప్రధాన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాలకు అనుసంధానం చేయడం జరిగింది అని తెలిపారు. గంజాయి సాగుని అరికట్టి, ప్రత్యామ్నాయ పంటల గాను 4.68 ప్లాంట్ లో 22 రకాల విత్తనాలను 11 ఎకరాలకు రబి సీజన్లో అందజేయడం జరిగింది. ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా 20 మండలాల్లో 10,256 రైతులు పంటలను పండించేందుకు మొగ్గు చూపుతున్నారు

# రాపూరి పల్లెలో ఉద్రిక్త వాతావరణం

బి.కొత్తకోట:నివాస్ న్యూస్ ప్రతినిధి అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం రాపూరి పల్లి సచివాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడ పెద్ద ఎత్తున టిడిపి, వైసిపి శ్రేణులు చేరుకోవడంతో, భారీగా పోలీసులు మోహరించారు. రంగసముద్రం చెరువు చేపల వేలంలో ధరావత్తు చేయడానికి నిన్నటి దినం ఆఖరి రోజు అయినందున పెద్ద ఎత్తున ప్రజలు ధరావత్తు రుసుము చెల్లించడానికి రాపూరిపల్లి సచివాలయ కార్యాలయానికి వెళ్లడంతో కొందరు కార్యాలయంలోనే తిష్ట వేసి వేలంలో పాల్గొనకుండా తమను అడ్డుకున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. రాపూరి వాండ్లపల్లి పంచాయతీ సెక్రెటరీ సురేఖ కనుసన్నలోనే ఈ తంతు మొత్తం జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు. కార్యాలయంలోకి మీడియాను కూడా అనుమతి లేదంటూ పెద్దతిప్పసముద్రం ఎస్ఐ అధికారులు హుకుం జారీ చేశారు. పంచాయతీ



ఆదాయంపై దృష్టి పెట్టాలి. కానీ ఇలా ఏకపక్షంగా వ్యవహరించడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు చొరవ చేసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అందరూ వేలంలో పాల్గొనే విధంగా మరల ధరావత్తు చెల్లించుకునేందుకు అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నివాస్ న్యూస్ సినిమా

# ఎమీ జాక్సన్ కొత్త డేటింగ్ పై ఆగని రూమర్లు



అందాల ఎమీ జాక్సన్ బ్రిటన్ కి చెందిన బిలియనీర్ జార్జి పనాయటౌని పెళ్లాడి ఒక బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఇటీవల ఈ జంటకు బ్రేకప్ అయ్యిందన్న గుసగుసా వినిపిస్తోంది. అంతేకాదు గాసిప్ గర్ల్ స్టార్ ఎడ్ వెస్ట్ విక్ తో ఎమీజాక్సన్ గత కొంతకాలంగా డేటింగ్ చేస్తోందని కథనాలొస్తున్నాయి. ఇటీవలే వెస్ట్ విక్ పుట్టినరోజు వేళ ఇద్దరూ అతని కుటుంబంతో కలిసి సెలబ్రేట్ చేసుకోవడం ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఎడ్ విక్ 35వ పుట్టినరోజు వేడుకల్లో ఎమీజాక్సన్ అతడికి ఎంతో సన్నిహితంగా కనిపించింది. ఈ వీడియోలో ఎడ్ తన పుట్టినరోజు కేక్ ను కట్ చేస్తున్నప్పుడు అమీ అతనితో పాటు నిలబడి కనిపించింది. తన ప్రియమైన వారితో కలిసి వేడుకలో ఎడ్ విక్ నవ్వులు చిందిస్తూ కనిపించాడు. ఎడ్ విక్ తన బర్త్ డే కేక్ కట్ చేసి కొవ్వొత్తులను ఊదుతూ ఈ వీడియోలో కనిపించాడు. ఎడ్- ఎమీజాక్సన్ జంట ఇటీవల రాయల్ అస్కాట్- 2022కి హాజరయ్యారు. ఈ సంవత్సరం ప్రారంభంలో స్పెయిన్ లో విహారయాత్రలో కూడా కనిపించారు. గత డిసెంబర్ లో సౌదీ అరేబియాలోని రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో మొదటిసారిగా ఒకరినొకరు కలుసుకున్నారు. తక్షణమే ప్రేమలో పడ్డారు. ప్రస్తుతం ఆ ఇద్దరి అనుబంధంపైనా మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఆ ఇద్దరి నుంచి ఎలాంటి ప్రకటనలు రాలేదు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఎమీ జాక్సన్ చివరిగా 2.0 చిత్రంలో కనిపించింది. ఇందులో రజనీకాంత్ – అక్షయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఎమీ ప్రస్తుతం యునైటెడ్ కింగ్ డమ్ లో నివాసం ఉంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో .. తన కొడుకు ఆండ్రియాస్ కొంచెం పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని .. భారతదేశంలో షూటింగ్ లను మిస్సవుతున్నానని కూడా పేర్కొంది.

# నిలువెత్తు అందగత్తె అదరహెూ

తెలుగు ప్రేక్షకులకు ఎస్ ఎం ఎస్ సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా. ఈ అమ్మడు తక్కువ సమయంలోనే బ్యాక్ టు బ్యాక్ చిన్నా మీడియం రేంజ్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు ను దక్కించుకుంది. హీరోయిన్ గా తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిస్తూ దాదాపు పుష్కర కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న రెజీనా ఇప్పటికి కూడా పలు సినిమాల్లో నటిస్తూ ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న పలు సినిమాలు చర్చల దశలో.. కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి. హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ సాంగ్ లో కనిపించడం.. ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా తగ్గేదే లే అన్నట్లుగా అందాల ఆరబోత చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోంది. తాజాగా రెజీనా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున అందాల ఆరబోత చేయకున్నా కూడా నిలువెత్తు అందం అనిపించేలా బాటమ్ యాంగిల్ ద్వారా ఈ అమ్మడి అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ కొంటగా చూస్తున్న రెజీనా అందం ను చూసి ప్రతి ఒక్కరు కూడా అదరహెూ అనకుండా ఉండలేరు అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. ఇటీవలే మెగాస్టార్ సినిమా లో ఐటెం సాంగ్ చేసిన ఈ అమ్మడు మరిన్ని ఐటెం సాంగ్స్ ను చేసేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ తో అలరించే ముద్దుగుమ్మ రెజీనా స్టార్ హీరోలకు జోడీగా హీరోయిన్ గా నటించే అవకాశాలు మాత్రం ఇప్పటి



వరకు దక్కించుకోలేక పోయింది. ఆ ఆఫర్లు రాకపోవడంతో స్టార్ హీరోయిన్ గా మాత్రం ఈ అమ్మడు గుర్తింపు దక్కించుకోలేక పోయింది.

# వింత వ్యాధి గురించి బయటపెట్టిన హీరోయిన్

సినిమా రంగంలో నటీనటులు పైకి ఎంత స్టార్స్ హెూదా తో కనిపించినా కూడా తెర వెనుక వారు కూడా అందరిలనే కొన్ని సమస్యలను తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు. కొంతమందికి ఎంత డబ్బులు ఉన్నా కూడా నయం చేయలేని జబ్బులు వారిని ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. అలాగే ఇటీవల ఒక హీరోయిన్ తన దీర్ఘకాలిక వ్యాధి గురించి చెప్పుకుని ఎవరు తప్పుగా అర్థం చేసుకోవద్దని ఒక వివరణ అయితే ఇచ్చింది. ఇష్క్ విష్క్' 'ఢిల్లీ బెల్లీ' సినిమాలతో బాలీవుడ్ లో గుర్తింపు పొందిన నటి షెనాజ్ ట్రెజరీ తన వ్యాధి గురించి సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ 40 ఏళ్ల నటి ప్రోసోపాగ్నోసియా అనే వ్యాధితో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. అది ఎలాంటి వ్యాధి అంటే ఎవరైనా వ్యక్తిని కొత్తగా కలిసినప్పుడు ఆ తర్వాత మళ్లీ అతన్ని గుర్తుపట్టలేనంతగా ఉంటుంది అని కొన్నిసార్లు తరచుగా కలిసే వ్యక్తిని కూడా చాలా ఈజీగా మర్చిపోతూ ఉంటాను అని ఈ బ్యూటీ తెలియజేసింది. ఇక ఈ వ్యాధి కారణంగా మనుషులను చాలాసార్లు గుర్తుపట్టలేని సమయంలో ఎదుటివారు తనకు పొగరు అని అనుకున్నారు అని కొన్నిసార్లు అయితే మొహం మీదే ఆ విషయాన్ని కూడా చెప్పినట్లుగా తెలియజేసింది. కానీ నా పరిస్థితి గురించి వారికి వివరణ ఇచ్చేవరకు అర్థమయ్యేది కాదని ఈ విషయంలో కొన్నిసార్లు నేను మానసికంగా ఆందోళన కూడా చెందానని షెనాజ్ ట్రెజరీ పేర్కొంది. మొదట నేను ఇలా ఎందుకు జరుగుతుంది అని వైద్యులను అడిగినప్పుడు



కొన్ని పరీక్షలు చేసిన అనంతరం వ్యాధి గురించి బయటపడినట్లుగా ఈ బ్యూటీ తెలియజేసింది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధి కొంతమంది ముఖాలను గుర్తుపట్టలేని విధంగా చేస్తుందని అయితే వారి హెయిర్ స్టైల్ చూసి గుర్తు పట్టే విధంగా మాత్రం అవకాశం ఉంటుంది అని వివరణ ఇచ్చింది. అయితే నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఆ వ్యక్తి తన హెయిర్ స్టైల్ మార్చుకుంటే మాత్రం మళ్ళీ మర్చిపోతాను అని కూడా షెనాజ్ ట్రెజరీ తెలియజేసింది.

# స్విమ్మింగ్ లో షామా సోయగాలు



దాదాపుగా పాతిక సంవత్సరాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్ గా చేసిన ప్రయత్నాలు విఫలం అవ్వడం తో బుల్లితెరపై కూడా తన అదృష్టం ను పరీక్షించుకుంది. 2003 సంవత్సరంలో యే మేరీ లైఫ్ హై తో సోనీ టీవీ ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని దక్కించుకున్నాడు. సోనీ టీవీలో ప్రసారం అయిన ఎన్నో షోలు మరియు సీరియల్స్ లో మెప్పించిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఆకట్టుకునే అందం తో పాటు నటన విషయంలో కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. నటిగానే కాకుండా మోడల్ గా కూడా సుధీర్ఘమైన కెరీర్ ను కొనసాగించిన ఈ అమ్మడు ముందు ముందు మరింతగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. నాలుగు పదుల వయసులో పడ్డా కూడా షామా సికిందర్ అందాల ఆరబోత ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈమద్య కాలంలో ఈ అమ్మడి సోషల్ మీడియా ఫోటోలు కుర్రకారులో సైతం హీట్ ను పెంచుతున్నారు. పాతికేళ్ల ముద్దుగుమ్మకు ఏమాత్రం తగ్గకుండా కళ్లు పెద్దవి చేసి మరీ చూసే విధంగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా స్విమ్మింగ్ పూల్ లో పింక్ బికినీ లో క్లీవేజ్ షో చేస్తూ మతులు పోగొట్టే విధంగా అందాల ప్రదర్శణ చేసిన ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా రోజులుగా ఈ అమ్మడి హాట్ ఫోటోలు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.